తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



పెద్దపంజాణి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ...పెద్ద పంజాణి మండలం పెద్దారికుంట పంచాయితీ పరిధిలోని పిల్లిగుండ్లపల్లె సమీపంలో వ్యవసాయ పోలం వద్ద పుంగనూరు మండలం బండ్లపల్లె పంచాయితీ ధర్మవరం పల్లెకు చెందిన పాపిరెడ్డి(57)ఉదయం వ్యవసాయ పొలంలో మోటారు వేసే క్రమంలో క్రింద ఉన్న విద్యుత్ తీగలపై కాలుమోపడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సంఘటనను గుర్తించిన స్థానిక రైతులు పోలీసు లకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచ నామా నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లి శవమయ్యాడు



వడమాలపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: చేపలు పట్టుకునేందుకు వెళ్లిన యువకుడు శవమై తేలాడు. ఈ సంఘటన వడమాలపేట మండలం ఓబీఆర్ కండ్రిగ పంచాయతీలో ఉన్న వెదళ్ళ చెరువులో చోటు చేసుకుంది. మండలంలోని ఓబీఆర్ కండ్రిగ పంచాయతీ ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న తుపాకుల సుబ్రహ్మణ్యం(35) శనివారం సాయంత్రం పక్కనే ఉన్న వెదళ్ళ చెరువులో చేపలు పట్టేందుకు వల వేసి వచ్చాడు. ఆదివారం ఉదయం చేపల వేటకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. వెళ్లిన వ్యక్తి సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవ డంతో అతని భార్య చుట్టు పక్కల వారిని విచారించింది. కనపడలేదని చెప్పడంతో అనుమానం వచ్చి వడమాలపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు పుత్తూరు ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులకు తెలియజేసి వారిని రప్పించి చెరువులో సోమవారం వెతకగా మృతదేహం లభించింది. సుబ్రహ్మణ్యం శవాన్ని పోర్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చంద్రగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధినా బాధ్యత

**పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించండి..! – నాలుగు పదవులు వున్నా చెవిరెడ్డి నామమాత్రమే**

**చెవిరెడ్డి రఘు భూ కబ్జాలు, ఇసుక మట్టి దోపిడీ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజం**



చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి నా బాధ్యత అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మండల పరిధిలోని తొండవాడ వద్ద సోమవారం టిడిపి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తాను ప్రత్యేకమైన పేరును పెట్టానంటూ సిసిసి మూడు సిలు చంద్రగిరి, చెవిరెడ్డి, చెవిలో పువ్వు ఎద్దేవా చేశారు. ఇష్టారాజ్యంగా దోపిడీలకు పాల్పడుతూ చీర, స్వీటు బాక్స్ ఇస్తున్నట్లు ఎద్దేవా చేశారు. తుడా అనుమతులకు కప్పం కట్టాల్సిందే అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధిని పట్టించుకోని చెవిరెడ్డి అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా చెవిరెడ్డి అనుచరులు నాగభూషణం, మహేష్ రెడ్డి, అశోక్ రెడ్డి ఎర్రచందనం అక్రమ వ్యాపారంతో వంద కోట్లు స్వాహ చేసినట్లు ఆరోపించారు. అదేవిధంగా భాకరాపేట వద్ద వైసిపి నాయకులు 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కొట్టేయాలని చూశారనీ, అయితే టిడిపి నాయకులు పోరాటంతో ఆపగలిగినట్లు వివరించారు. రఘు చంద్రగిరి స్వర్ణముఖీ నదిలోని ఇసుకను తోడేస్తూ ఎవరైనా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తే పోలీసులకు సమాచారం అందించి వేధిస్తున్నట్లు ధ్వజమెత్తారు. ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేయడం, బాధితుల నుండి పర్సంటేజ్‌లు డిమాండ్ చేయడం ద్వారా రఘు అక్రమార్జన చేస్తున్నట్లు దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారి సేవా టిక్కెట్లను జబర్దస్త్ ఆంటీ రోజా, డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, తిరుపతి ఎంఎల్ఏ కరుణాకర్ రెడ్డి తమ పిఆర్‌ఓలతో టిక్కెట్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు ఆరోపించారు.

**యువతకు ఏటా జాబ్ క్యాలెండర్**

టిడిపి అధికారం చేపట్టిన నాటి నుండి ఏటా జాబ్ క్యాలెండర్‌విడుదల చేస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు చంద్రబాబు అనంతరపురంకు కియా, చిత్తూరుకు టిసిఎల్, నెల్లూరుకు ఫాక్స్‌కాన్, విజయవాడకు హెచ్‌సిఎల్, విశాఖకు అదానీ కంపెనీలను చంద్రబాబు తీసుకువచ్చినట్లు తెలిపారు. అయితే సైకో జగన్ వున్న కంపెనీలను సైతం వెళ్ళగొట్టినట్లు ధ్వజమెత్తారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు గిట్టు ధర కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా గాలేరు నగిరి యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సాగునీరు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. వర్షాలకు కొట్టుకుపోయిన కల్వర్టులు, బ్రిడ్జిలను పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తామన్నారు.

**-మూడు రాజధానులతో మభ్యపెడుతున్న జగన్**

ప్రభుత్వ అప్రతిష్ట నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు మూడు రాజధానులంటూ ప్రజలను మభ్యపెట్టడం జగన్‌కు పరిపాటిగా మారిందన్నారు. భారతి సిమెంట్‌కు ప్రయోజనం కల్పించేందుకై భవన నిర్మాణ కార్మికుల కడుపుగొట్టి ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన జగన్ మూడు రాజధానులు నిర్మిస్తాననడం హాస్యాస్పదం అన్నారు. పాదయాత్ర మండలంలోని శానంబట్లకు చేరుకోవడంతో టిడిపి నాయకుడు శానంబట్ల తులసి రెడ్డి ఘనస్వాగతం పలికారు. శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి, తొండవాడ, చంద్రగిరి, అగరాల, మామండూరు వరకు సోమవారం పాదయాత్ర నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు టిడిపి గల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి గజమాలతో అలంకరించి ఘన స్వాగతం పలికారు.

## ఫాక్స్ లింక్ కంపెనీలో అగ్నిప్రమాదం

**సుమారు 50 కోట్ల ఆస్తి నష్టం.. పది మంది ఉద్యోగులు స్వల్ప అస్వస్థత**



రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రేణిగుంట విమానాశ్రయం వద్ద ఉన్న రేణిగుంట ఐటీ హబ్ నందలి ఫాక్స్ లింక్ కంపెనీలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం వల్ల కంపెనీకి సుమారు 50 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందంటున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు... మధ్యాహ్నం 1 గంటకు కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్ని కీలలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగలు ఆకాశంలో కారు మేఘాల్లా వ్యాపించాయి. అంతకంతకు అగ్ని కీలలు కంపెనీ అంతా అలుముకున్నాయి. ఆ సమయంలో సుమారు 450 మంది విధుల్లో ఉన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అందరూ భయంతో బయటకు పరుగులు తీశారు. కంపెనీలోవిద్యుత్ పరికరాలన్నీ అగ్నికాహుతయ్యాయి. ఏసీ ఇన్నర్‌యూనిట్లు, ఔటర్ యూనిట్లు మంటల్లో మాడి మసయ్యాయి. కంపెనీ హెచ్‌వోడీలు అప్రమత్తమై ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పది మంది ఉద్యోగులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వారికి సేద తీర్చి స్వస్థత చేకూర్చారు. ఒకరు స్పృహ కోల్పోవడంతో దగ్గరలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి పరిస్థితి నిలకడగా ఉందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## నలుగురు ఎర్రచ్రందనం స్మగ్లర్లు అరెస్ట్

**-23 దుంగలు స్వాధీనం**



తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా సానిపేట-బాలపల్లి రేంజి ప్రాంతంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుండి 23 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ కె. చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధరన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని రెండు ప్రాంతాల్లో ఆదివారం నుండి కూంబింగ్ నిర్వహించారు. ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ టీమ్ సానిపాయ రేంజి సుండుపల్లి వద్ద అనుంపల్లి, సీతమ్మపేట మెయిన్ రోడ్ సమీపంలో కూంబింగ్ నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా కొందరు వ్యక్తులు తచ్చాడుతూ కనిపించారు. వారిని తమదైన తీరులో విచారించగా వారు దాచి వుంచిన ఎర్రచందనం దుంగలను చూపించారు. అక్కడ 12 దుంగలను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారు అదే జిల్లాకు చెందిన సోమలరాజు మహేశ్వరరాజు(37), గొల్ల అశోక్‌కుమార్(32), మోదెం లక్ష్మీకాంత్(24), చోళరాజు వెంకటరాజు(67)లుగా గుర్తించారు. అదేవిధంగా ఆర్ఐ(ఏఆర్) సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ టీమ్ బాలపల్లి రేంజి పులికి మండల అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించగా, అక్కడ కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని చుట్టిముట్టేలోపు దుంగలను అక్కడే వదిలి చీకట్లో పారిపోయారు. అక్కడ 11 దుంగలు లభించగా, వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులను సిఐలు చంద్రశేఖర్, బాలకృష్ణలు దర్యాప్తు చేస్తున్నారు. దుంగలు సుమారుగా 580 కేజీలు ఉంటాయని, వీటి విలువ 40 లక్షలు ఉండవచ్చని అధికారులు తెలిపారు.

## ఇక ఊర్లలోకి ఎమ్మెల్సీ అభ్యర్థులు

**- పూర్తయిన నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 22,**
**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రంగంలో 8 మంది పోటీ**

చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం సోమవారం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగియడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల పోటీలో వున్న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 8 మంది అభ్యర్థులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 22 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. వీరు రేపటి నుండి ఊర్లలోకి వెళ్ళి ఓటర్లను ఓట్లు అభ్యర్థించడానికి సిద్ధం అయ్యారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఏ ఒక్కరు నామినేషన్లను ఉపసంహరించుకోకపోవడంతో ఎనిమిది మంది అభ్యర్థులు ఎన్నికల తుది బరిలో నిలిచారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థి హేమ సుస్మిత పెర్నటి నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఎన్నికల బరిలో 22 మంది మిగిలారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలుగుదేశం అభ్యర్థిగా నెల్లూరు జిల్లాకు చెందిన కుంచర్ల శ్రీకాంత్, అధికార వైకాపా అభ్యర్థిగా శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పేర్నాటి, బిజెపి అభ్యర్థిగా తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిలు ఎన్నికల బరిలో నిలిచారు. వామపక్ష పార్టీల మద్దతులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రకాశం జిల్లా కనికిరికి చెందిన మీగడ వెంకటేశ్వరరెడ్డిలు ఎన్నికల బరిలో నిలిచారు. మిగిలిన 18 మంది అభ్యర్థులు ఇండిపెండెంట్లుగా ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టంను పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుండి చిత్తూరు నుండి గుర్రం శ్రీరామమూర్తి, నెల్లూరు జిల్లాకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి పర్వతరెడ్డి, ప్రవీణా పర్వతరెడ్డి, కావలికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరుకు చెందిన బాబురెడ్డి పొక్కిరెడ్డి, అన్నమయ్య జిల్లా కలికిరికి చెందిన ధనంజయ శివయోగి, నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన చిన్నరమణరెడ్డి లక్కు, అనుసూయమ్మ లక్కులు ఎన్నికల తుది పోటీలో మిగిలారు. ఇందులో వామపక్ష పార్టీలు బలపరిచే బాబురెడ్డి పొక్కిరెడ్డికి అధికార వైకాపా అభ్యర్థి మద్దతు తెలిపి అభ్యర్థిగా మధ్య పోటీ వుంటుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

## ఎమ్మెల్సీగా సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవం

**డిక్లరేషన్ ఫారంను అందించిన రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్**

చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపాయి సుబ్రమణ్యంకు సోమవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్‌లు డిక్లరేషన్ ఫారంను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 16వ తేదీన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిందని, 23వ తేదీను వైకాపా అభ్యర్థిగా సిపాయి సుబ్రమణ్యం నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారన్నారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థిగా సి.ధనంజేయులు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారన్నారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఈ నెల 24వ తేదీన పరిశీలించగా ఇండిపెండెంట్ అభ్యర్థి సి.ధనంజేయులు దాఖలు చేసిన నామినేషన్‌లో సాంకేతిక లోపంవుండటం తో తిరస్కరించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వుల మేరకు సోమవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా సిపాయి సుబ్రమణ్యం ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నిం గ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్‌లు ప్రకటించారు.



సిపాయి సుబ్రమణ్యంకు డిక్లరేషన్ ఫామ్‌ను అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

## ఉష్ణోగ్రతలు

27/2/2023



- తిరుపతి 32 డిగ్రీలు
- చిత్తూరు 33 డిగ్రీలు
- మదనపల్లి 27 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 33 డిగ్రీలు
- వెంకటగిరి 33 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

## బంగారం ధరలు

27/2/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,201

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,674

## కోడిగ్రుడ్ల ధరలు

27/2/2023



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## ఎన్నికల నిర్వహణకు సర్వం సన్నద్ధం కావాలి

**కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికలు స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట రమణారెడ్డి ఎన్నికల నిర్వాహణ అధికారులను ఆదేశించారు. ప్రకాశం-చిత్తూరు-నెల్లూరు ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరుపుటకు అత్యంత ప్రణాళిక బద్దంగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్వో శ్రీనివాసరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీలు, ఆర్డీఓలు, డియస్పీలు, తహశీల్దార్స్‌తో సమావేశమై, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీకి సంబంధించి అనుబంధ పోలింగ్ కేంద్రాలతో కలిపి 101 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 23న ప్రచురించిన ఓటర్ల జాబితా మేరకు 8641 ఓటర్లు ఉండగా ఇందులో పురుషుల 53435 మంది, మహిళల 33494 మంది, ఇతరులు 12 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి 37 పోలింగ్ కేంద్రాల ఓటర్లు 6132 ఉన్నారని, అందులో పురుషులు 3604, మహిళలు 2528 మంది ఉన్నారని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్డీఓలు కనకనరసారెడ్డి, రామరావు, చంద్రముని రనాల్, కిరణ్‌కుమార్, అదనపు ఎస్పీలు కులశేఖర్, వెంకటరావు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ బాక్సులు సిద్ధం

**ఎన్నికల నిర్వహణాధికారి అనుపమ అంజలి**

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త తిరుపతి నియోజకవర్గ పరిధిలో జరగనున్న శాసన మండలి ఎన్నికలను సంబంధించి బ్యాలెట్ బాక్సులను పూర్తి స్థాయిలో సిద్ధం చేశామని నగర పాలక సంస్థ కమిషనర్, ఎన్నికల నిర్వహణాధికారి అనుపమ అంజలి తెలిపారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్సులను, ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయనున్న తిరుపతి శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలోని పిజి బ్లాక్‌ను సోమవారం ఎన్నికల అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ మార్చి 13న నిర్వహించే శాసన మండలి ఎన్నికలకు సంబంధించి తిరుపతి నియోజకవర్గ పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లకు 25, టీచర్లకు 4 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో వినియోగించేందుకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామన్నారు. బ్యాలెట్ బాక్సులు ఉంటే గదుల్లో భద్రపరిచేందుకు గదులను సిద్ధం చేస్తున్నామన్నారు. బ్యాలెట్ బాక్సులు ఉంచే గదుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



**నీటి సరఫరా బిల్లులకై**

## వైకాపా నేతల్లో నిరసన గళం

**ఎంబుక్ రికార్డు అయిన 17 కోట్ల మాటేంటి సారూ.. 18 నెలల బిల్లులకై ఎదురుచూపులు!!**



కుప్పంలో కలసిన నీటి సరఫరాదారులు

కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ఊర్లలో ప్రజలకు తాగునీళ్లని ట్యాంకర్లతో సరఫరా చేశాము.. డబ్బులను వడ్డీకి తెచ్చి సైతం నీటిని కొనుగోలు చేసి బిల్లులు ఎప్పుడు అయినా వస్తాయని ఆశగా ప్రజలకు అందించాము.. మా భార్యల మెడలు, చెవుల్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టాము.. ఇక మా చేతుల్లో మిగిలింది ఏమీ లేదు.. బిల్లులు వస్తే చాలు సారూ !! ఇదీ కుప్పం నియోజకవర్గంలో గ్రామాల్లో ప్రజలకు ట్యాంకరు ద్వారా నీటిని సరఫరా చేసిన అధికార వైకాపా నేతలు, కార్యకర్తల ఆవేదన. కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 50-60కోట్ల రూపాయల పైబడి వైకాపా నేతలకు ప్రభుత్వం నుంచి నీటి సరఫరా బిల్లులు రావాల్సి ఉందని సమాచారం. అయితే గతంలో ఓ సారి 5 నెలలకు సంబంధించి ఎంబుక్ రికార్డులు చేసిన 17 కోట్ల రూపాయల బిల్లులను త్వరలోనే అందేలా చూస్తామని చెప్పిన హామీ ఏమైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 18 నెలలకు సంబంధించి నీటి సరఫరా చేసిన బిల్లుల్లో చేతికి ఒక్కరూపాయి కూడా అందకపోవడంతో వారు నిరసన గళం విప్పుతున్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో కుప్పం, శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండలాల పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే రెండు మండలాల నుంచి నీటిని సరఫరా చేసిన వ్యక్తులు రాకపోవడంతో సమావేశాన్ని వచ్చే సోమవారంకు వాయిదా వేశారు. మంచినీటి బిల్లుల విషయంగా ఇప్పటికే చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకెళ్లామని అలాగే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశామని వారు పేర్కొన్నారు. గత జనవరి నెలలో రాజంపేట ఎం.పి. మిథున్‌రెడ్డిని సైతం కలిసి సమస్య వివరించగా నెలలోగా సమస్య పరిష్కారంకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ నెలలో తాము నేరుగా తమ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తాడేపల్లికి చేరుకుని అక్కడ సైతం స్పందనలో వినతిపత్రం సమర్పించామని నెలరోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని

## సైనిక్ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

రాష్ట్ర స్థాయి ప్రథమ, తృతీయ ర్యాంకులతో పాటు 10 లోపు ఏడు ర్యాంకులు సాధించిన విశ్వం విద్యార్థులు

తిరుపతి (విద్య), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



2023 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6, 9వ తరగతిలో ప్రవేశం కొరకు జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ ఫలితాలలో తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకుతో పాటు 10 లోపు 7 ర్యాంకులు సాధించి సంచలన ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఎం. నవదీప్ 9వ తరగతి, ఆవుల వాహిన్ రెడ్డి 6వ తరగతి, 300 మార్కులకు 281 మార్కులు సాధించి ప్రథమ ర్యాంక, ఏ. కిరణ్, టి. దినేష్ రాష్ట్ర స్థాయిలో తృతీయా ర్యాంకులు సాధించారు. కె. పూజిత్, పి. లక్ష్మి నరసింహ, సాయి, పీ. అజయ్ కుమార్‌లు రాష్ట్ర స్థాయిలో 10 లోపు 7 ర్యాంకులు సాధించారు. 6వ తరగతి ఫలితాల్లో ఎన్. తనీష్, పీ. యశ్వంత్, ఎ. నిషాంత్, ఎ. విష్ణు స్వరూప్, పి. హేమ సాయి, భగత్ సాయి, గురు చరణ్, కె. హర్షిత్, జై గణేష్, గీతన్విత్ సాగర్, ఎస్. వర్షిణి, నితీష్ రెడ్డి, దేవి శ్రీ, సూర్య, ప్రతిష్ట, హేమంత్ కుమార్, తనుష్, కె. చెంచు శశాంక్, జ్యోతి రావు పూలే తదితరులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు గణితంలో 150/150 ఇంటెలిజెన్స్ టెస్ట్‌లో 50/50 మార్కులు విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, బ్రిలియంట్ స్కూల్ అధినేత జీ. ఓం ప్రకాష్ రెడ్డి, ఆర్కె అబాకస్‌అధినేతటీ. రామకృష్ణ రెడ్డి, రాయలసీమ కోఆర్డినేటర్ ఆర్ రాజేశ్వర రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులువాహిన్‌తల్లిదండ్రులు, లక్ష్మీదేవి, చంద్రఓబుల రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

## ప్రీతి నాయక్ ఆత్మహత్యకు కారకులైన నిందితులను ఉరి తీయాలి

-జిఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాలిత్యా శివశంకర్ నాయక్ డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



తోటి విద్యార్థులు నిత్యం చేస్తున్న ర్యాగింగ్ కారణంగా అది భరించలేక ప్రీతి నాయక్ అనే మెడికల్ స్టూడెంట్ ఆత్మహత్యకు పాల్పడి 5 రోజుల పాటు నిమ్స్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మరణించింది. ఈమె ఆత్మహత్యకు పాల్పడేలా వ్యవహరించిన వ్యక్తులను ఉరి తీయాలని గిరిజన నవ సమాజ్(జిఎన్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు పాలిత్యా శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ప్రీతి నాయక్ మృతికి నిరసనగా సోమవారం ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద జిఎన్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివశంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ ఘటన జరగడానికి కారణమైన కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఓడిలను కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా నిందితుడు సైకో సైఫ్‌తో పాటు అతనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు హైకోర్టు సిట్టింగ్ జడ్జిని నియమించి సమగ్ర విచారణ చేయించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గిరిజన నవ సమాజ్ విద్యార్థి నాయకులు చంద్రశేఖర్ నాయక్, వినోద్ నాయక్, సాయికుమార్ నాయక్, సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మక్రియలను రోడ్డుమీద చేసుకోవాలా?

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హిందువులు కర్మక్రియలు జరుపుకోవటానికి సుమారు 70 - 80 సంవత్సరాల నుంచి కోర్టు ఆవరణకు ముందు ఓ మండపాన్ని నిర్మించారు. ఇక్కడే కర్మ క్రియలు జరుపుకోవటం, శవంతో పాటు వెళ్ళిన వారు కాళ్ళు చేతులు కడుకున్నావారు. సుమారు పాతికేళ్ళ క్రితం ఇక్కడ మున్సిపాలిటి మండపాన్ని నిర్మించింది. ఈ మండపాన్ని ప్రస్తుతం ఓ ప్రభుత్వ కార్యాలయంగా మార్చటానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ మేరకు హంగులు కల్పించారు. ఈ కర్మక్రియల మండపాన్ని అధికారులు, పాలకులు ప్రభుత్వ కార్యాలయంగా మార్చితే ఇక హిందువులు రోడ్డుమీదనే కర్మక్రియలు జరుపుకోవాల్సిందే నని ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.3కోట్లతో స్వర్ణముఖి నదిలో నిర్మిస్తున్న అత్యాధిక సదుపాయాల కర్మక్రియల మండపాన్ని త్వరలో ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వివాదంపై కమిషనర్ బాలాజి నాయక్‌ను వివరణ కోరగా కర్మక్రియల మండపాన్ని తాము తాక లేదని దానికి సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న ఖాళీ స్థలంలో రెండు సచివాలయాలకు కొత్తగా భవనం నిర్మించుకున్నామని వివరించారు. పురాతన కాలం నాటి కర్మక్రియల మండపాన్ని తాము తాకలేదని వివరణ ఇచ్చారు. కొత్త కర్మక్రియల మండపం విద్యుత్ దీకరణకు సోమవారమే సొమ్ములు చెల్లించామని వివరణ ఇచ్చారు.

## ఇసుక టోకెన్లు ఇచ్చి వసూలు చేసిన డబ్బులు ఎక్కడ?

సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతిపత్రం అందజేత

నగరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మున్సిపల్‌కార్యాలయంలో అక్రమంగా వచ్చిన డబ్బులకు సంబంధించి విచారణ జరపాలని సీపీఐ ఆధ్వర్యంలో నగరి ఆర్డీవోకి వినతిపత్రం అందజే శారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో 2022 సంవ త్సరంలో మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ సంతకం ద్వారా ఇసుక టోకన్లు ఇవ్వడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి నెలలో ఇసుక టోకెన్లు ఇచ్చి వసూలు చేసిన డబ్బులను మీరు ఎలా ఎలాంటి రసీదు లేకుండా డబ్బులు వసూలు చేస్తారని నగరి మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర, మున్సిపల్ చైర్మన్ నీలమేఘంలను సీపీఐ నాయకులు నిలదీశారు. సుమారు 3 నుంచి 4 లక్షల రూపాయలు మేరకు నిధులు వసూలు చేయడం జరిగిందని, వాస్తవమని మున్సిపల్ అభివృద్ధికి ఖర్చు పెడతామని తెలిపారని, ఇకపై టోకెన్లు ఇవ్వమని హామీ ఇచ్చారని, కానీ మరలా సుమారు 7 నెలలు అదే 2022 సంవత్సరంలో టోకెన్లను యథావిధిగా తహసీల్దార్ సంతకంతో పంపిణీ చేసి ఇసుకకు 2,250 వసూలు చేశారని తెలిపారు. ఈ డబ్బుకు ఎలాంటి రసీదులు మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వలేదు. ఎవరన్నా డబ్బు అడిగితే మేము ట్రాక్టర్ బాడుగా కూలీలు కూడా తామే చెల్లిస్తామని రూ.1400 చెల్లించి మిగతా డబ్బులు మున్సిపల్ అకౌంట్‌లో జమ చేస్తామని తెలిపారని, అప్పటి నుంచి కూడా సీపీఐ పార్టీ ఆ చెల్లింపులు మొత్తాన్ని కమిషనర్ ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నామని తెలిపారు. పూర్తి స్థాయిలో దీనిపై సమగ్ర విచారణ జరపాలని నగరి ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ దీనిపై సంబంధించిన అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వేలన్, బాషా, అలీ, శిరవుదీన్, బుజ్జి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

బంధువుల అంత్యక్రియలకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన బొడ్డు రూప్‌సుందర్ (47) సోమవారం మృతి చెందాడు. ఈ నెల 22న వెదురుకుప్పం మండలం, కమ్మకండ్రిగకు చెందిన జయమ్మ అనారోగ్యంతో మృతి చెందినది. ఆమె అంత్యక్రియలకు అనుప్పల్లి గ్రామస్థులు వ్యాన్‌లో బయలుదేరారు. బ్రాహ్మణ పల్లి సమీపంలో వ్యాన్ అదుపు తప్పి బోల్తా పడటంతో 27 మందికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రూప్‌సుందర్ తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## శ్రీరామ మందిర నిర్మాణానికి భూమిపూజ

తొట్టంబేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని శివనాథపాళెం పంచాయతీలోని నెల్లిమానుకండ్రిగ గ్రామంలో శ్రీరాముల మందిర నిర్మాణానికి మాజీ సర్పంచ్, పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాధంనాయుడు సోమవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆయన్ను ఆహ్వానించారు. శాస్త్రోకంగా వేదపండితుల మంత్రో చ్చారణల మద్య భూమిపూజ చేశారు. ఈసందర్భంగా జగన్నాధంనాయుడు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సాయం చేస్తానని పేదలకు అండగా ఉంటానన్నారు. అనంతరం ఆయన్ను గ్రామస్తులు, సర్పంచ్ దుశ్శాలువతో సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

నగరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



నగరి-పుత్తూరు మార్గంలో కైలాసపురం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ పరిధి చింతల పట్టెడకు చెందిన భాస్కర్(20) అనే విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి కార్తీక్(20) తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాల మేరకు... నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడకు చెందిన భాస్కర్, పుత్తూరురమణడిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుండగా, కార్తీక్ సిద్ధార్థ కళాశాలలో ఎంబీప చదువుతున్నాడు. వీరిద్దరు కలసి సోమవారం కళాశాలలకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. పుత్తూరుకు వెళ్లే మార్గంలో కైలాసపురం వద్ద ద్విచక్రవాహనానికి కుక్కలు అడ్డుపడడంతో అదుపు తప్పి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో భాస్కర్ తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రులను 108 వాహనంలో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో భాస్కర్ మృతి చెందాడు. గాయాలపాలైన కార్తీక్‌ను ఉన్నత వైద్య సేవల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

## ప్రశ్నించే వారిపై దాడులు, అక్రమకేసులు పెడుతారా?

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది బడుగు బలహీన వర్గాలు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్దతిలో అలుపెరగని పోరాటాలు చేస్తున్న బిసిల గొంతుకలు లక్ష్యంగా దాడులు చేస్తుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వన్నెకులక్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మిన్నల్‌రవి, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావు తెలిపారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవకతవకలను ఎండగడుతూ తనకు జరిగిన అన్యాయానికి కారకులైన వారి వివరాలు తెలియపరుస్తూ జగన్‌రెడ్డి పాలనను విమర్శించిన కారణంగా రజకబిడ్డ మునిరాజమ్మ దంపతులపై తొట్టంబేడు మండలం శివనాథపురంలోని వారి టిఫిన్ దుకాణం వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేయడాన్ని ప్రభుత్వ దాడులు గానే పరిగణించాలన్నారు. మునిరాజమ్మ దంపతులపై దాడిచేయడమేకాకుండా వారి పైనే అక్రమకేసులు బనాయించిన బిసి ద్రోహి జగన్‌రెడ్డి అని ఆరోపించారు. సమావేశంలో పార్టీ బిసి విభాగం నాయకులు భీమాల భాస్కర్, బాలసుబ్రమణ్యం, వంశీకృష్ణ, మైనార్టీ నాయకుడు షేక్‌రియాజ్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ జయరామన్‌ని పరామర్శించిన మంత్రి రోజా

నగరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడ గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం.జి.జయరామన్ మొదలియార్ కుటుంబ సభ్యులను మంత్రి రోజా, దంపతులు పరామర్శించారు. ఆమెతో పాటు నగరి మున్సిపల్ చైర్మన్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, చింతలపట్టెడ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## కవి సురేంద్రకు సన్మానం

వడమాలపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో తిరుపతిలో శతావధానంలో వృచ్ఛకులుగా పాల్గొన్న కవి రొడ్డ సురేంద్రను సోమవారం ఘనంగా సన్మానించారు. సంస్కృత జాతీయ విశ్వ విద్యాలయంలో మూడు రోజుల పాటు అవధాని ఆముదాల మురళి ఆధ్వర్యంలో శతావధానంలో దత్తపది, వర్ణణ అంశా లపై వృచ్ఛకులుగా పాల్గొన్నట్లు కవి, రచయిత సురేంద్ర తెలిపారు. వడమాలపేట బాలుర ఉన్నత పాఠశాలలోసాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా సురేంద్ర పని చేస్తున్నారు. ఐఏఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, ఆచార్య గార్లపాటి దామోధర్‌నాయుడు, సాకం నాగరాజులు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించినట్లు సురేంద్ర తెలిపారు.

## యువత ఎంఎస్‌ఎంఈల వైపు మొగ్గు చూపండి

ప్రొఫెసర్ రాజారెడ్డి

తిరుపతి (క్రీడ), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కేంద్ర, ప్రభుత్వ రంగ సంస్థల, ప్రైవేటు పెద్ద పరిశ్రమలకు అవసరమైన ఉత్పత్తులను సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా వ్యాపార సంబంధాలు ఏర్పడి కొనుగోలు దారులను, అమ్మకపుదారులను ఒకే వేదికపై తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నేడు వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, బయ్యర్ - సెల్లర్ ఇంటర్యాక్షన్ మీట్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజా రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం స్థానిక గెస్ట్ లైన్ డేస్ హోటల్ నందు భారత ప్రభుత్వ ఎంఎస్‌ఎంఈ డెవలప్మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాలయం విశాఖపట్టణం వారి ఆధ్వర్యంలో 27,28 తేదీల్లో నిర్వహించనున్న వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, బయ్యర్ - సెల్లర్ ఇంటర్యాక్షన్ మీట్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌కు ఎస్వి యూనివర్సిటీ విసి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విసి ప్రొఫెసర్ రాజా రెడ్డి మాట్లాడుతూ ఎస్వి యూనివర్సిటీ ఎంఎస్‌ఎంఈ నోడల్ ఏజెన్సీగా సహకారం అందిస్తున్నదని యువత ఎంఎస్‌ఎంఈల వైపు మొగ్గు చూపి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఎంఎస్‌ఎంఈ ఎగుమతులలో దేశం అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకర్లు, ఎగ్జిబిటర్స్ తమ రుణ సౌకర్యాలను, ఉత్పత్తులను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించారు. దక్షణ మధ్య రైల్వే అవసరాలకు కావల్సిన పరికరాలను ఎంఎస్‌ఎంఈలు అందించడానికి ప్రదర్శనలో ఉంచారు. వీటితో పాటు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎగ్జిబిషన్, నయారా ఎనర్జీ తమ ప్రాజెక్టులను వివరించి బాగస్వాములు కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వేస్ మార్కెటింగ్ రామాంజనేయ, జిఎండిఐసి ప్రతాప్ రెడ్డి, ఎస్‌బిఐ ఎజిఎం మురళి, ఆర్ఐఎన్ఎల్ ఎజిఎం ప్రసాద్, నయారా ఎనర్జీ, జడ్ఎం రవిశంకర్, పారిశ్రామిక ఔత్సాహికులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

తిరుపతి (క్రీడ), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఎస్‌విఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డిపార్ట్మెంట్ ఆఫ్ డెంటల్ సర్జరీ తిరుపతి వారిచే రెండవ రోజున పిపి చావడి వీధిలో గల ఎస్వి హైస్కూల్‌ని సందర్శించి అక్కడ గల 504 మంది విద్యార్థుల యొక్క నోటిని పరిశీలించి వారికి గల దంత సమస్యలను గుర్తించి వారికి దంత పరిరక్షణపై తగిన సలహాలు, సూచనలు చేసారు. ఉచిత దంత వైద్య చికిత్స శిబిరం నిర్వహించుటకు మరిన్ని పాఠశాలలు రిజిస్ట్రేషన్ కొరకై ఈ మెయిల్‌కి వారి పాఠశాల వివరాలు, ప్రధానోపాధ్యాయుల మొబైల్ నెంబర్‌ని పంపగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ దంత వైద్య విభాగాధిపతి రూట్ కెనాల్ స్పెషలిస్టు డాక్టర్ ఎన్ స్వప్న ప్రియ, డాక్టర్ సోనియా, డాక్టర్ స్రవంతి, జెఎస్ అమర్ కుమార్ డెంటల్ హైజినిస్ట్, జెఎస్ కిషోర్ కుమార్ డెంటల్ టెక్నిషియన్ పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై కల్కి అవతారంలో స్వామివారి దర్శనం

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వెంకటేశ్వరస్వామి అశ్వవాహనంపై కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొండమాన్ పురంలో టిటిడి సారధ్యంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్నినిర్మించి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని చక్కగా అలంకరించారు. విద్యుత్‌దీపాలతో దేదీప్య మానంగా తీర్చి దిద్దారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క వాహన సేవలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో డిప్యుటీ ఈవో దేవేంద్రబాబు, ఎఈవో పార్ధసారధి, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, టెంపుల్‌ఇన్‌స్పెక్టర్‌రవికుమార్‌రెడ్డి, అర్చకులు రమణస్వామి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సమాజహితం కోరేది బ్రహ్మకుమారి సమాజం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సమాజ హితం కోరేది ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజం అని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ధూర్జటి కళావేదికపై సోమవారం బ్రహ్మకుమారి సమాజం పరిచే రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగం మరియు నందీశ్వరుడు ఏర్పాటు చేయగా శివపార్వతులు, లక్ష్మినారాయణ, గోపిక, కృష్ణులుగా వివిధ రకాలతో వేషధారణతో పట్టణానికి చెందిన చిన్నారులుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆకట్టుకుంది. గత 20సంవత్సరాలుగా ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజంతో ప్రయాణం చేస్తున్నామని ప్రజల యొక్క హితాన్ని కోరుకునేది ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజం అన్నింటని త్యాగం చేసి కేవలం సమాజం కోసం హితం కోసం సమాజంలో రుగ్మతలను తగ్గించేందుకు నిత్యం కృషిచేస్తున్నారన్నారు. అనంతరం అష్టలక్ష్ముల నృత్యప్రదర్శనతోపాటు నృత్యప్రదర్శన చేసిన చిన్నారులను దేవస్థానం తరపున సత్కరించి ఓంశాంతిసిస్టర్‌రమణి, జ్యోతి, అర్చన, శ్రీనివాసులు, బాబు, ధనపాల్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరికోట బుక్‌లెట్ వితరణ

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సైన్స్‌డే సందర్భంగా సోమవారం సైన్స్ డే సందర్భంగా వరదయ్యపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీహరికోట బుక్‌లెట్స్‌ను విద్యార్థులకు అందించారు. ప్రధానోపాధ్యాయులు ఏ.మోహన్ బాబుకు షార్‌బుక్‌లెట్స్‌ను కౌన్సిల్‌ఫర్ సిటిజెన్ రైట్స్ ఏపీ స్టేట్‌జాయింట్ కార్యదర్శి గుత్తిత్యాగరాజు అందించారు. ఈ బుక్‌లెట్‌ను శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాప కుమారస్వామి అందించారు. ఇందులో భాగంగా గోవిందపురెడ్డి దరఖాస్తు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు శ్రీహరికోటకు చెందిన వాల్ పోస్టర్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యాం సుందర్‌కి అందజేసారు. సైన్స్‌పట్ల విద్యార్థులలో ఉత్సాహం శ్రద్ధ నింపటానికి ఈ బుక్‌లెట్‌లు వాల్‌పోస్టర్లు ఉపయోగపడుతుంది. శ్రీహరికోట వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏ మోహన్‌బాబు, పిడి బందిలకుమార్, రాజయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ దేశం నాయకుని మృతికి నివాళులు

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు కిలారి గోపాల్‌నాయుడు హఠాన్మరణం చెందారు. ఆయన మృతికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆమెతో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళినాయుడు, మండల నాయకకులు తాటిపర్తి ఈశ్వరరెడ్డి, కలవకల్లు రాంబాబునాయుడు తదితరులున్నారు.

# తిరుపతి డివిజన్

## సిద్దాపురం గ్రామస్తుల నిరసన

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



వరదయ్యపాళెం మండలంలోని పలు గ్రామాలు క్వారీల డస్ట్‌తో వాతావరణ కాలుష్యంతో గ్రామాలకు చెందిన ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం సిద్దాపురం గ్రామానికి చెందిన ప్రజలు తహశీల్దార్ కార్యలయం వద్ద ఆందోళన చెందారు. క్వారీల నుండి వెలువడే కాలుష్యపు దుమ్ము, వ్యర్థపు నీటి నుంచి కాపాడమంటూ ఆందోళనకు దిగారు. లక్ష్మీనరసింహాపురం కంకర క్వారీ నుంచి రాత్రి వేళల్లో విచ్చల విడిగా కాలుష్యపు దుమ్మురావటంతో అటు పంటల సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళనచెందారు. పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు చెలగాటమాడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. క్వారీల వద్ద ఉన్న సిబ్బంది సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకొస్తామని హామి ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బృందమ్మ

తొట్టంబేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని కాసరం పంచాయతీలో తెలుగుదేశంపార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొర్రాగిరి అన్న కుమార్తెకు వివాహం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న బొజ్జలబృందమ్మ వారి నివాసానికి వెళ్ళి నూతన వధూవరులైన మురళీ, జయశ్రీలను ఆశీర్వదించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు దశయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆయన భౌతిక కాయానికిపూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటామన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుదీర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గాలిచలపతినాయుడులు చరవాణి ద్వారా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాలిచలపతినాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌నాయుడు, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొర్రాగిరి, సుబ్రమణ్యం, భాస్కర్, బూత్‌కమిటీ కన్వీనర్ దివ్య, మల్లీశ్వరి, చంద్రమ్మ, పార్లమెంటు అధికార ప్రతినిధి రాఘవులు, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.వెంకటసుబ్బయ్య, బాలాజీ, పాల్గుణ, రత్నంనాయుడు, గోపాల్, మాజీ ఎంపిటిసి మాధవయ్య, సుధాకర్, రాజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉంది

తొట్టంబేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉందని తొట్టంబేడు హెల్త్‌సూపర్‌వైజర్ కామరాజు అన్నారు. సోమవారం మండల వైద్యాదికారిణి డాక్టర్ తేజేశ్వరి ఆదేశాల మేరకు తొట్టంబేడు గ్రామంలోను, హరిజనవాడలో ఇంటింటికి తిరుగుతూ దోమల లార్వా వృద్దిని నివారించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బీడికాలనీ సమీపంలో తాత్కాలికంగా షెడ్లు వేసుకుని నివసిస్తున్న సంచారజాతుల వారికి అనంతపురం జిల్లా నేర్పుల ప్రాంతం నుంచి వచ్చినట్లు తెలుసుకున్నారు. రాత్రిపూట షెడ్లలో అపరిశుభ్రమైన అనారోగ్యకరమైన పరిస్థితుల్లో నివసించడం చూసి చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నారులను జాగ్రత్తగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం వరలక్ష్మి, ఆశాకార్యకర్త భారతీ తదితరులు పాల్గొన్నారు. కాగా కారాకొల్లు గ్రామం దొంగలముదూరులో గ్రామసభను నిర్వహించి పరిశుభ్రత మరియు అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, గుండెజబ్బులు, క్యాన్సర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సలకు ఇచ్చే మందులను ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ఉచితంగా అందిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మురుగునీటి కాలువలను పరిశీలించి పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే క్రమం తప్పకుండా పాటించాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లు కామరాజు, భారతీ, ఎఎన్ఎం రాధమ్మ, ఎంఎల్‌హెచ్‌పి భాగ్యశ్రీ, ఆశాకార్యకర్తలు రాజాత్తి, చెంగలమ్మ, సుబ్బమ్మ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొయ్యబొమ్మల కళాకారులకు కేంద్రం చేయూత

-ముగిసిన కొయ్యబొమ్మల ప్రదర్శన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



చిత్తూరు హ్యాండీ క్రాఫ్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్పీవిఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్‌హాలులో మూడు రోజుల క్రాఫ్ట్ వర్క్‌షాపు సోమవారం నాటితోముగిసింది. ఈసందర్భంగా ఎండి డైరెక్టర్ గుమ్మడిపూడి దశరదాచారి మాట్లాడుతూ క్రాఫ్ట్ కార్యక్రమంలో విద్యార్థులు ఎక్కువగా పాల్గొని కొయ్యబొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. సుమారు 200మంది విద్యార్థులు కొయ్యబొమ్మల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల వారు నిరుద్యోగులకు పిఎంఇజిపి పథకం గురించి, ముద్ర లోన్లు గురించి ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యుటీ డైరెక్టర్ మురళీ, అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## బిజెపి నుంచి వైకాపాలో చేరిక

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బిజెపి యువత సోమ వారం పట్టణ వైకాపా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎం ఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వీరికి వైకాపా కండువాకప్పి ఎంఎల్ఏ పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్యాం ప్రసాద్, సుమన్, నాగార్జున నితీష్‌ప్రసాద్, హరి, కాంత, కేశవ, సదా తదితరులు చేరారు. కార్యక్రమంలో దేవస్థానం బోర్డు సభ్యులు చింతామణి పాండు, సర్పంచ్ ముద్దుమూడిరవి, మరియు వైకాపా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామక్కమ్మ ఆలయంలో ఆరాధన ఉత్సవం

విజయపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

మండలంలోని కోసలనగరం మిట్టూరులో రామక్కమ్మ ఆశ్రమంలో సోమవారం 43వ ఆరాధన ఉత్సవం నిర్వహించారు. ఉదయం రామక్కమ్మ అఖండ నామం, మునిశేఖర్ శర్మ ఆధ్వర్యంలోయజ్ఞం, చెంచుపిళ్లై వారిచే విశృతమాల, సాయంత్రం కోలాట భజన, రాత్రి రామక్కమ్మ ఊరేగింపు, రాత్రి వీధి నాటకం కార్యక్రమాలు నిర్వహిం చారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామక్కమ్మ ఆశీస్సులు పొందారు. లయకార్యనిర్వాహకుడువాసుదేవ స్వామి, పలువురు దాతలు పాల్గొన్నారు.

## సైన్సు మానవజీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది

నేడు జాతీయ సైన్సు దినోత్సవం

తొట్టంబేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నేడు జాతీయ సైన్సు దినోత్సవం. ఎందుకు సైన్సు మన నిత్యజీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్సులేని ఎవ్వరు ఊహించ లేము. భౌతికశాస్త్రంలో సర్ సివి.రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అసలు సైన్సుదినోత్సవాన్ని ఎందుకు నిర్వహిం చుకునేందుకు ప్రధాన కారణం భారత శాస్త్రవేత్త సివి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. ఈరోజును పురస్కరించుకుని దేశంలో జాతీయ సైన్సు దినోత్సవంగా నిర్వహిస్తారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం ఏటంటే రోజువారీ జీవితంలో సైన్సు ప్రాముఖ్యత దాని ఉపయోగాలను ప్రజలలో వ్యాప్తి చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాంకేతిక విద్య, నైపుణ్యాల వృద్ధి, భవిష్యత్తులో సైన్సుపరంగా సాధించాల్సిన ప్రగతి పరంగా విద్యార్థులు, యువతను ప్రోత్సహించడం జరుగుతోంది. సర్ సివిరామన్ తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతీ అమ్మాళ్ దంపతులకు 1888 నవంబర్ 7న జన్మించారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్నప్పటి నంచి విజ్ఞానశాస్త్ర విషయాలపై ఆసక్తిని చూపించారు. భారత ప్రభుత్వం 1954లోదేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రకటించింది. చివరి వరకు సైన్సు అభివృద్ధికి పాటుపడ్డ సివి.రామన్ 1970 నవంబర్ 21న కన్నుమూశారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL-2
1st Floor, Triveni Complex (Palace Heights)
Abids, Hyderabad-500001.
O.A.No.62 of 2023

BETWEEN:
CANARA BANK, Main Branch, Tirupati, Andhra Pradesh. ...APPLICANT
AND
Shri E.S.MAHESH and another ...DEFENDANTS

To,
01. Shri E.S.Mahesh S/o Sri Eiriki Subramanyam, D.No.6-144, Dhanalakshmi Nagar, Tirupati-517501, Andhra Pradesh.
02. Smt. P.Gouthami W/o Sri Pavan Kumar, D.No.13-30-S13-766, P.K. Layout, Tirupati-517501, Andhra Pradesh.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons in the above O.A. No.62/2023 filed by the applicant for recovery of money of Rs.45,31,635/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTH" daily newspaper and posted the matter to 18.04.2023
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted. ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application. iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties. iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal. v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 18.04.2023 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly Instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 23rd day of February, 2023
(By order of the Court)
Singature of the Officer Authorise to issue Summons
T. NAGENDER, Advocate
Flat No.201, Nirman Towers, East Marredpally, Secunderabad-026.

# తిరుపతి అభివృద్ధిపై బహిరంగ చర్చకు సవాల్

**-నగరంలో దోచుకు తింటున్నది వైసిపి నాయకులు కాదా**
**-తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్**



తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:తిరుపతి అభివృద్ధి అనేది గత టిడిపి పాలనలో జరిగిందా లేక ఈ మూడున్నరేళ్ల వైసిపి పాలనలో జరిగిందా అన్న విషయంపై ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన తనయుడు డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి అయినా సరే,లేకుంటే వైసిపి నాయకులైనా సరే బహిరంగ చర్చకు సిద్ధమా? అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ సవాల్ విసిరారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 1983 నుండి 2019 వరకు 20 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్న టిడిపి పాలనలోనే తిరుపతి నగరం మొత్తం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు.ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక అరాచకం, అవినీతి, ఆక్రమణలు, హత్యలు, భూ కబ్జాలు ఫుల్,అభివృద్ధిలో మాత్రం నిల్ అని ఎద్దేవా చేశారు.తిరుపతిలో నారా లోకేష్ తాను చేస్తున్న యువగళం పాదయాత్రలో ఎమ్మెల్యే భూమన,ఆయన కుమారుడి భూ ఆక్రమణలు,అక్రమ వసూళ్లు,దందాలను ప్రశ్నిస్తే..అతనిపై అవాకులు, చవాకులు పేలుతున్నారు.లోకేష్ అన్న మాటలకు తాము కట్టుబడి ఉన్నామని,ఈ విషయంపై బహిరంగ చర్చకు సమయం,స్థలం మీరు చెప్పిన చోటికి తాము రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రోడ్ల విస్తరణ పేరుతో కోట్లు దండుకుంటున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు కంకణాల రజనీకాంత్‌నాయుడు,పెరుమాల్ మధులు మాట్లాడుతూ కొందరు వైసిపి నాయకులు ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై మాట్లాడకుండా,లోకేష్ పాద యాత్రకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక వ్యక్తిగతంగా విమర్శించడం పద్దతి కాదన్నారు. లోకేషపై అసంబద్ధ ప్రేలాపనలు పేలడం మంచిది కాదని,ఇక మిగిలిన 11 నెలల పాలనలోనైనా రాష్ట్రానికి ఎంతోకొంత మంచి చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు శేషాద్రినాయుడు, ఆర్.పి.శ్రీనివాసులు నాయకులు రామ్మోహన్,గుత్తా శరత్‌చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## ఏక్‌భారత్ శ్రేష్ఠ పథకంలో పాల్గొన్న తిరుపతి ఎంపి



శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : తిరుపతిలోని ఐఐటీ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంను తిరుపతిలోని ఐఐటిలో తిరుపతి ఎంపి మద్దెలగురుమూర్తి, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రోజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రజల భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలని దేశం మొత్తం అందరికీ తెలియజేసి విభిన్న ఆచారాలు కలిగిన దేశ ప్రజల మధ్య ఐక్యత భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్య మన్నారు. కార్యక్రమానికి అరుణాచల్‌ప్రదేశ్ నుంచి విచ్చేసిన విద్యార్థులు వారి సంప్రదాయ నృత్యాలతో అలరించారు. అనంతరం తిరుపతి ఐఐటికి చెందిన విద్యార్థులు చేసిన గిరిజన నృత్యాలు చూపరులను అలరించాయి.

## మంకలదొడ్డిలో యథేచ్ఛగా కృత్రిమ ఇసుక దందా

**- పట్టించుకోని అధికారులు.. ట్రాక్టర్ ఇసుక ధర 3వేలకు పైనే !!**



కుప్పంరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : కుప్పం మండలం మంకలదొడ్డి ప్రాంతంలో ఇసుక వ్యాపారులు కృత్రిమ ఇసుక దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. తెల్లబంగారంగా పిలవబడే ఇసుకను ప్రభుత్వం రీచ్‌ల ద్వారా విక్రయిస్తున్న విషయం విదితమే. అయితే ఈ ఇసుకను పొందేందుకు ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానికంగా లభించే ఇసుక వనరులపైనే ఆధారపడి గృహ నిర్మాణాలకు చెరువులు, వాగులు, వంకలనుంచి ఇసుకను సేకరించడమో లేక వ్యాపారుల నుంచి కొనుగోలు చేయడమో జరుగుతోంది. అయితే ఇక్కడ ఇసుక డిమాండ్ ఉన్న నేపథ్యంలో కృత్రిమ ఇసుక వ్యాపారానికి పలువురు శ్రీకారం చుట్టారు. ఈ వ్యాపారం కుప్పం మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. అయితే అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ నాణ్యత లేని ఫిల్టర్ ఇసుకను ప్రజల నెత్తిన అంటగడుతున్నారు. పొలాలనుంచో చెరువులనుంచో మట్టిని సేకరించుకున్న ఫిల్టర్ ఇసుక వ్యాపారులు ఆ మట్టిని నీళ్లలో నిల్వ ఉంచి అక్కడ ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తుంటారు. ఈ ఇసుకను సైతం ట్రాక్టర్ లోడ్డును రూ 3వేల ధరకు విక్రయిస్తున్నారు. మండలంలోని మంకలదొడ్డి ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది ఈ ఫిల్టర్ ఇసుకను యథేచ్ఛగా తయారు చేస్తున్నారు. రోజుకు సుమారు ఇరవై ట్రాక్టర్లకు పైబడి ఈ కృత్రిమ ఇసుకను ఓ ఇసుక వ్యాపారి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కృత్రిమ ఇసుకను గుట్టలు గుట్టలుగా డంపింగ్ చేసి అవసరం ఉన్న వారికి ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో కృత్రిమ ఇసుక దందాపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పద్మావతి హృదయాలయంలో... రెండో గుండె మార్పిడి విజయవంతం

**-మాచర్ల పాపకు చెన్నైనుంచి గుండె తరలింపు**



తిరుపతినగరం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : నెలరోజుల వ్యవధిలోనే తిరుపతి శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో రెండవ గుండె మార్పిడి శస్త్రచికిత్సను ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన 13నెలల పాపకు గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసి వైద్యులు ప్రాణం పోశారు. చెన్నై నుంచి తిరుపతి గుండెను ఎలాంటి గ్రీన్‌ఛానల్ కూడా లేకుండా గంటల వ్యవధిలో తీసుకువచ్చి చిన్నారికి అమర్చారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరోజుల్లో రెండవ గుండెమార్పిడి శస్త్రచికిత్సను ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించడం పట్ల టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదాభార్గవి అభినందనలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం పట్ల వైద్యుల పనితీరును ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ,ప్రధానమంత్రి ఆరోగ్యబీమా కార్డు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఆస్పత్రి రాష్ట్రంలోనే తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి ఒక్కటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్‌ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, వైద్యనిపుణులు డాక్టర్ గణపతి,డాక్టర్ సౌమ్య పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ప్రారంభం



నగరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రాష్ట్రస్కూల్ గేమ్స్ ఫెడరేషన్స్ తరపున నిర్వహించే 66వ అంతర్ జిల్లాల అండర్ 14 బాల బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కేవీకే మైదానంలో తిరుపతి డీఈవో శేఖర్, మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను 13 జిల్లాల నుంచి బాల బాలికలు 26 టీంలుగా పాల్గొన్నారు. వీరిలో బాలురలో 8 టీంలకు, బాలికల్లో 4 టీంలకు సోమవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు హోరాహోరీగా సాగింది. బాలురలో కర్నూలు, పశ్చిమ గోదావరి జట్ల మధ్య పోటీల్లో కర్నూలు, ప్రకాశం విజయనగరం జట్ల మధ్య జరిగిన పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు, కృష్ణా,గుంటూరు జట్ల మధ్య జరిగిన పోటీల్లో కృష్ణా జిల్లా జట్టు, శ్రీకాకుళం, కడప జట్ల మధ్య జరిగిన పోటీల్లో శ్రీకాకుళం జట్టు విజేతలుగా నిలిచాయి. బాలికల్లో అనంతపూర్, విశాఖపట్నం జట్ల మధ్య జరిగిన పోటీల్లో అనంతపూర్ జట్టు, కృష్ణా, కడపల మధ్య జరిగిన పోటీల్లో కృష్ణా జట్టు విజేతలుగా నిలిచాయి. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకల్ ఎడ్యుకేషన్ భానుమూర్తిరాజు, రాజగోపాల్‌రాజు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు సురేష్‌బాబు, బాబు, వసంతమ్మ, రమ, ప్రధానోపాధ్యాయులు ఎం.సునీత, భాస్కర్‌రెడ్డి, పీడీ, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట ఫాక్స్ లింక్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

**-పొగ బారిన పడ్డ ఉద్యోగులను పరామర్శించిన డా॥హరిప్రసాద్**



తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తిరుపతి విమానాశ్రయం సమీపంలోని ఇఎంసి-1 క్లస్టర్‌లో గల ఫాక్స్ లింక్ కంపెనీ నందు సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న జనసేన పిఏసి సభ్యుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకున్నారు.అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి,కంపెనీ లోపల దట్టమైన పొగ కమ్ముకోవడంతో రెండవ అంతస్తులో పనిచేస్తున్న ఉద్యోగులు కొందరుస్పృహ కోల్పోయిన వారిని ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుడి దయ వలన ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని,అయితే కంపెనీకి మాత్రం 500 కోట్ల రూ॥ల ఆస్తి నష్టం కలిగిందని వాపోయారు.కంపెనీలో తయారయ్యే సామాగ్రి, మిషనరీ మొత్తం అగ్నికి ఆహుతయిందన్నారు.

## హంస వాహనంపై ఊరేగుతున్న షణ్ముఖ స్వామి



పుత్తూరురూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం తిరుపతి రోడ్డులో వెలసిన శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా సోమవారం స్వామివారు అమ్మవారు హంస వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కలిశాలకు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి మంగళ వాయిద్యాల పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయ దాతగా పుత్తూరుకి చెందిన లేట్ ఎస్.కె. ఆర్ముగం ఎస్.కె.ఏళుమలై, ఎస్.ఎన్.కైలాసం, ఎస్.ఎం.రామదాసు ఉభయదాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ వంశ పారం పర్య ధర్మకర్త ఎం.సుందరం, ఆలయ అర్చకులు గురుకుల్ ఆర్.శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలయంలో...

శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా మంగళవారం ఆలయంలో అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, అలాగే రాత్రి స్వామివారు, అమ్మవారు నాగవాహనంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## టెండర్లు పిలిచినా పనులు చేపట్టడంలో జాప్యం ఎందుకు?

**ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పీడ్ పెంచాలి!**



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన మైన ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధారణ పనులకు సంబందించి టెండర్లు పిలిచి ఖరారు చేసినా పనులు చేపట్టడంలో జాప్యం ఎందుకని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నిలదీసారు. అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల పాలకులు మాట పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.సుమారు రూ.4కోట్లతో ప్రసన్న వరదరాజ స్వామి ఆలయాన్ని కొత్తది నిర్మించుటకు నిర్ణయించారు. వేల సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడ ఆలయం రోజు రోజుకు శిధిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వెంటనే పునర్నిర్మాణానికి ఆదేశించారు. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాదాయశాఖ ఉన్నతాదికారులకు చర్చించిన మీదట దేవాదాయశాఖ స్థపతి ఇక్కడ ఆలయ స్థితి గతులను పరిశీలించి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త ఆలయాన్ని నిర్మించాలని సూచించారు.ఈ మేరకు సుమారు ఏడాది క్రితం ఆలయాన్ని పడగొట్టడానికి సుమూహూర్తంగా నిర్ణయించారు. రూ.4కోట్లతో కొత్త ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అయితే ఏ కారణాల చేతనో పనులు ముందుకు సాగలేదు.

**ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజ స్వామి ఆలయ జీర్ణోద్ధారణ పనుల్లో జాప్యం జరుగుతుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల్లో రెండు నెలల పాటు బిజీగా ఉన్న పాలకమండలి నాయకులు సోమవారం ఇంజనీరింగ్ అదికారులతో వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీ లించారు. మూడు రోజుల్లో ఆలయంను జీర్ణం చేయాలని ఆదేశించారు. నవంబర్‌లో జరిగే బ్రహ్మో త్సవాలను కొత్త ఆలయంలో నిర్వహించేలా పనులు జరగాలని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నిధులుండి కూడా ఇలా జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అధికారుల ఉదాసీనతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. పనులు వెంటనే చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని దిశ దెశ నిర్దేశం చేసారు.బుధవారం ఆలయంలోని మూలవిరాట్టు మినహాయించి జయ విజయులు, గరుత్మంతుడు, హనుమంతు విగ్రహాలతోపాటు ధ్వజస్థంభం తొలగింపుకు పంచనామా రెవెన్యూ,పోలీస్ అధికారుల సమక్షంలో చేయాలని సూచించగా ఇంజనీరింగ్ అధికారులు ఆంగీకరించారు. ఈ పరిశీలనల్లో ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఒ కిషోర్, వర్క్ ఇన్స్ పెక్టర్ ప్రతాప్, ప్రసాద్, స్థపతి కుమార్, ఆలయ హరి అర్చకులు శ్రీనివాస శర్మ, కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా మంత్రి





పుత్తూరురూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మంత్రి రోజా ఆధ్వర్యంలో వైసీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా నగరి నియోజకవర్గ స్థాయి సమావేశం పుత్తూరు మండలం పరమేశ్వర మంగళం సమీపంలో జీవీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన సీఎం జగన్ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని తెలిపారు. విద్యారంగంలో నాడు-నేడు పేరుతో మార్పులు, సరికొత్త విద్యా విధానం సీబీఎస్‌ఈ సిలబస్ తీసుకువచ్చారు. ఆరు లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు.

భారీ మెజారిటీతో గెలిపించుకుందాం....

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సీఎం జగన్ అన్న బలపరచిన అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి రోజా కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్యామప్రసాద్‌రెడ్డి తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి తూర్పు రాయలసీమ నియోజకవర్గం పరిధిలో 3.90 లక్షల మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. నగరి నియోజకవర్గంలో 7758 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. సమావేశంలో నగరి, పుత్తూరు మున్సిపాలిటీలు, నగరి, పుత్తూరు, వడమాలపేట, నిండ్ర, విజయపురం మండలాలకు చెందిన మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల కో-ఆప్షన్ సభ్యులు, మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, రాష్ట్ర డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లు, ఆలయ కమిటీ ఛైర్మన్‌లు, సింగిల్‌విండో ఛైర్మన్‌లు, కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అటకెక్కిన మినీ గోకులం : సొమ్ముల కోసం లబ్ధిదారుల ప్రదక్షణలు

కోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : పశుపోషణ రైతులకు భారంగా మారిన నేపథ్యంలో వారికి అండగా ఉండేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం మినీ గోకులం పథకాన్ని అమల్లోకి తెచ్చింది. మూగజీవాలకు గూడు కల్పించి పాల ఉత్పత్తిని పెంచాలన్నది ఆ ప్రభుత్వం ఆశయం. పథకం ద్వారా రెండు పశువులు ఉంటే రూ.లక్ష, నాలుగు ఉంటే రూ.ఒకటిన్నర లక్ష, ఆరు ఉంటే రూ.1.80 లక్షలు చొప్పున యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రైతులు తమ వాటాగా రూ.18వేలు చెల్లించాల్సి ఉంటుంది. పశుపోషకులతో పాటు నిరుద్యోగ యువత ఆకర్షితులయ్యారు. పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందాలని భావించారు. జిల్లాలో ప్రతి మండలానికి ఐదు నుంచి 10 యూనిట్లు మంజూరు కాగా, చాలామంది దరఖాస్తులు చేసుకున్నారు. అప్పట్లో మొదటి విడతగా ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కొంతమొత్తం నిధులు విడుదల చేశారు. పథకం పూర్తిస్థాయిలు అమలు కావాల్సిన సమయంలో ఎన్నికలు వచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఎక్కడ దస్త్రాలు అక్కడే ఆగిపోయాయి. లబ్ధిదారులకు నిధులు ఆగిపోయాయి. ప్రస్తుతం పథకం గురించి అధికారులు ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్నారు. రావాల్సిన సొమ్ముల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

## దర్గాను దర్శించుకున్న ఎంఎల్‌సి బల్లి కల్యాణచక్రవర్తి



గూడూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : గూడూరు దర్గాను రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కల్యాణ్ చక్రవర్తి సోమవారం దర్శించుకున్నారు. ముస్లింలు ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ చక్రవర్తి దృష్టికి ఖబ్రస్తాన్ పరిస్థితులు తెలపడంతో ఆయన పరిశీలించారు. ఖబ్రస్తాన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల గూడూరులో గృహ సారథుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్‌సి కల్యాణ్ చక్రవర్తి ఖబ్రస్తాన్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్‌కు సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ చక్రవర్తి ఆదేశాలతో ఖబ్రస్తాన్‌లో కమిషనర్ అభివృద్ధి పనులు ప్రారంభించి ముళ్ల పొదలు తొలగించారు. చెత్తాచెదారం అంతా తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి బల్లి కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ గూడూరు ముస్లింల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కృషి చేస్తానన్నారు. ముస్లింలకు ముఖ్యమైన ఖబ్రస్తాన్‌ను శాశ్వతంగా అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఖబ్రస్తాన్‌కు రోడ్లు వేయించి అభివృద్ధి చేస్తామన్నారు. ముస్లింల అభిమానం ఎన్నటికీ మరువలేనిదన్నారు.

## ఎరదమ్మనపల్లెలో క్షుద్ర పూజల కలకలం

పెద్దపంజాణి,ఫిబ్రవరి 27ప్రభాతవార్త: మండలంలోని ఎరదమ్మనపల్లెలో క్షుద్రపూజలు కలకలం రేపింది.మండలంలోని వీరపల్లె పంచాయితీలోని ఎరదమ్మనపల్లెలో సోమవారం జనసంచారం లేని ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురికావడం జరిగింది.గ్రామస్తుల కథనం మేరకు ఎరదమ్మనపల్లె సమీపంలోని ఓ చెరువు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేస్తు జంతుభలికి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో గ్రామస్తులు గుర్తించి వారిని ప్రశ్నించగా వారు పొంతన లేని సమాదారం ఇవ్వడంతో గ్రామస్తులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేశారు.గ్రామంలో క్షుద్ర పూజలు జరుగుతునట్లు ప్రజలకు తెలియడంతో ప్రజలు భయదోళనకు గురికావడం జరిగింది.గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## పోలీస్ స్పందనకు 14 సమస్యలు

చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంకు ఈ వారి 14 సమస్యలు అందాయి. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ రిశాంత్‌రెడ్డి సత్వరం పరిశీలించి సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డికి కట్నం కోసం వేధింపులపై 3, వేధింపులపై 3, ఆస్తి తగాదాలు 7, చీటింగ్‌కు సంబందించి ఒక ఫిర్యాదు అందాయి.

## జనారణ్యంలోకి నెమలి



వడమాలపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: నెమలి జనారణ్యంలోకి వచ్చింది. దానిని పట్టుకున్న స్థానికులు వడమాలపేట పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన వడమాలపేటలో సోమవారం చోటు చేసుకుంది. ఎక్కడి నుంచో వచ్చిన నెమలి పెరుమాళ్‌నాయుడు నిర్మిస్తున్న ఇంటిపై వాలింది. దానిని గమనించిన స్థానికులు ఆహారం అందిస్తు పట్టుకున్నారు. వడమాలపేట పోలీసులకు అందించి వారికి అప్పగించారు. పోలీసులు ఆ నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. అడవులకు నిప్పు పెట్టడం వల్లే జంతువులు, పక్షులు భయపడి జనారణ్యంలోకి వస్తున్నాయని అధికారులు తెలిపారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



వెదురుకుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : శతాధిక వృద్ధురాలు లక్ష్మమ్మ(104) మృతి చెందారు. మండలంలోని వెదురుకుప్పం పంచాయితీ పరిధిలోని తంగేళ్ళిమిట్టకు చెంద చిన్న మ్మ రెడ్డి భార్య లక్ష్మమ్మ సోమవారం మృతి చెందిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె దాదాపుగా చాలా కాలం ఆరోగ్యంగా ఉంటూ తన పనులు తానే చేసుకుని ఇతరుల పై ఆధారపడకుండా జీవనం సాగించింద న్నారు. ఇటీవల అనారోగ్యంకు గురై మృతి చెందిందన్నారు. మృతి సమాచారం తెలిసి పెద్ద సంఖ్యలో బంధువులు హాజరై ఆమె పార్థీవ దేహంకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

## ఆజన్మాంతం టిడిపిలో కొనసాగుతా..!

**నిరుద్యోగ యువతపై కేసులు పెట్టించిన చెవిరెడ్డి :టిడిపి నియోజక ఇన్‌చార్జ పులివర్తి నాని**



చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఆజన్మాంతం తాను టిడిపిలో కొనసాగుతూ మీవాడిగా వుంటానని అభిమానుల హర్షధ్వానాల నడుమ పులివర్తి నాని అన్నారు. తొండవాడ వద్ద సోమవారం నిర్వహించిన యువగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన తమ్ముడు చెవిరెడ్డి రఘుతో రామచంద్రాపురం మండలంలో కొండలు, గుట్టలు కొల్లగొట్టడంతో ఎముకల గూడును తలపిస్తున్నట్లు వాపోయారు. చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలలో ఇసుక, మట్టి కేవలం రఘు మాత్రమే అక్రమ ఇసుక, మట్టి రవాణాతో కోట్లు గడిస్తున్నట్లు ఆరోపించారు. చంద్రబాబు పాలనలో ఇసుక ట్రాక్టర్ వెయ్యి రూపాయలు కాగా ప్రస్తుతం 5 వేలకు మించినట్లు తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలో నిరుద్యోగ యువత ట్రాక్టర్లు కొనుగోలు చేసి ఇసుకను తరలించుకునేందుకు యత్నించడంతో వారిపై పోలీసు కేసులు పెట్టించి వేధించినట్లు ధ్వజమెత్తారు. చెవిరెడ్డి అక్రమాలపై పోరాడుతానన్న ఆయన ప్రాణం వున్నంత వరకు మీతోనే వుంటాననీ, తెలుగుదేశం పార్టీని విడనాడబోనని తేల్చిచెప్పారు. తనపై నమ్మకంతో చంద్రబాబు, లోకేష్‌లు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. వుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, తెలుగుయువత జిల్లా నాయకుడు శ్రీదర్‌వర్మ, మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూ ప్రవీణ్ రాయల్, నాయకులు కుమార్ రాజా రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి రథంపై ఊరేగిన స్వామి అమ్మవార్లు



శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తిరుచ్చి వాహనంలో రథోత్సవం నిర్వహించారు.ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. రెండేళ్ళ తరువాత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.తిరుచ్చి వాహనంలో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. ఉత్సవాలను డిపైఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ ప్రార్ధసారధి, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవికుమార్‌రెడ్డిఆలయ పర్యవేక్షకులు సదాశివయ్య, అనంద్‌అర్చకులు కృష్ణస్వామి, బాబూ స్వామి రమణస్వామి సారధ్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.

## అమ్మవారి ఆలయానికి 24 హుండీ వస్త్రాల కానుక



తిరుచానూరు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి సోమవారం చెన్నైకి చెందిన భక్తుడు రంగాచారి 24 హుండీ వస్త్రాలను కానుకగా ఆలయ అధికారులకు అందచేశారు. వీరికి ఆలయ అధికారులు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి,సూపరింటెండెంట్ శేషగిరి,ఆలయ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి వ్యక్తిత్వం చంద్రగిరి ప్రజలకు ఎరుకే..!

**నాపై విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నా..! ఎంఎల్ఏ చెవిరెడ్డి**



చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గ ఎంఎల్ఏగా నా వ్యక్తిత్వం ప్రజలకు ఎరుకేనని ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. టిడిపి యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం తొండవాడ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో తనపై చేసిన విమర్శలకు ఎంఎల్ఏ ఈ మేరకు వివరణ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు తాను చేస్తున్న సేవలు, అభివృద్ధి పనులు, ప్రజా హిత కార్యక్రమాలపై అందరికీ అవగాహన వుందన్నారు. నాపై టిడిపి జాతీయ అధ్యక్షుడునారా లోకేష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదలిపెడుతున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయం

**-తుమ్మలగుంట టిడిపి అధ్యక్షుడు బిరుదాల భాస్కర్‌రెడ్డి**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వవైభవం తీసుకురావటానికి శాయశక్తుల కృషి చేస్తానని తుమ్మలగుంట టిడిపి అధ్యక్షుడు బిరుదాల భాస్కరరెడ్డి స్పష్టం చేసారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం తొండవాడలో జరిగిన బహిరంగ సభకు బిరుదాల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలతో హాజరయ్యారు.